## మంచిమాట

విజయం అంటే- తినడానికి తిండిలేని
స్థాయి నుంచి తినడానికి సమయంలేని
స్థాయికి వెళ్ళడం కాదు,
మనం మనశ్శాంతిగా తింటూ
మన పక్కన మరికొందరికి
మనస్ఫూర్తిగా పెట్టే స్థాయికి వెళ్ళడం.

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే


MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

గురువారం, 29 జనవరి 2026 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 04 | సంచిక 77


## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మోడీ మార్చడం తగదని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు.





**మెదక్ జిల్లా చిన్న శంకరంపేట జనవరి28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును కేంద్ర ప్రభుత్వం మోడీ మార్చడం తగదని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ అన్నారు. బుధవారం చిన్న శంకరంపేట మండలం కొర్విపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పట్ల నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. 2005 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కేంద్రంలో ప్రవేశపెట్టిందని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల కోసం ఉపాధి హామీని తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ పథకాన్ని బిజెపి కేంద్ర ప్రభుత్వం మోడీ పేరును మార్చడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఖండిస్తూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని ప్రజలకు అనుసంధానం చేయవలసిందిగా ఈ పథకాన్ని ప్రయత్నం చేస్తున్నాడని కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ పీసీసీ అధ్యక్షులు వి. హనుమంతరావు, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, పిసిసి ప్రతినిధి అనిల్, పీసీసీ ప్రతినిధి ముబాకర్ అలీ ఖాన్, దండాలయ్య చైర్మన్ సుహాసిని, దుబ్బాక ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచుల పురం జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి, సర్పంచుల పూర్వం మండల అధ్యక్షుడు అలావత్ మోహన్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్ సర్పంచ్ పుల్లారావు మాజీ సర్పంచ్ రాజిరెడ్డి మాజీ ఎంపీటీసీ శివ కుమార్ తో పాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు

## గద్దెపైకి సారలమ్మ లక్షలాదిగా తరలివస్తున్న భక్తజనం



**ములుగు, జనవరి 28:** ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క – సారలమ్మ మహా జాతరకు లక్షలాది మంది భక్తులు తరలివస్తున్నారు. నేటి జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతం కానుంది. సాయంత్రం కన్నెపల్లి నుంచి సారలమ్మ అమ్మవారు మేడారం గద్దెపైకి రానున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ మందిరంలో కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం భారీ భద్రత మధ్య సారలమ్మ గద్దెకు చేరుకుంటారు. గోవింద రాజు, పగిడిద్ద రాజులు కూడా గద్దెలకు చేరుకుంటారు.రేపు సమక్క రాక.అలాగే గురువారం(జనవరి 29) సాయంత్రం చిలకలగుట్ట నుంచి సమ్మక్క అమ్మవారు గద్దెపైకి వస్తారు. సమ్మక్క రాకతో జాతర పరిపూర్ణం కానుంది. మరుసటి రోజు అనగా శుక్రవారం(జనవరి 30) భక్తులు సమ్మక్క – సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. చివరి రోజైన శనివారం(జనవరి 31) సాయంత్రం సమ్మక్క, సారలమ్మ, గోవింద రాజు, పగిడిద్ద రాజులు వన ప్రవేశం చేస్తారు. దీంతో జాతర పరిపూర్ణంగా ముగుస్తుంది.భక్తులతో మేడారం కిటకిట.మేడారం మహా జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది. మేడారంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. జంపన్నవాగులో పుణ్యస్నానాలు చేసి, వనదేవతలకు మొక్కులు చెల్లించుకుంటున్నారు భక్తులు. జనాల గుడారాలతో మేడారం కిటకిటలాడుతోంది. భక్తులు బెల్లం(బంగారం) సమర్పిస్తూ ఆచారాలు పాటిస్తున్నారు. మహాజాతరకు ప్రభుత్వం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా. ప్రభుత్వం తాజాగా గద్దెలను పునర్నిర్మాణం చేసింది. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రవాణా, నీరు, వైద్యం, భద్రతా ఏర్పాట్లు చేశారు అధికారులు.

# ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**

ప్రశాంతంగా రంజాన్ మాసం నిర్వహణకు ఏర్పాట్లు చేయా లని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో బుధవారం రంజాన్ మాసం ఏర్పాట్లపై జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా అదనపు ఎస్ పి మహేందర్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్, సంబంధిత అధికారులతో, సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ..పవిత్ర రంజాన్ మాసం ప్రశాంతంగా జరుపుకునేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.

ప్రార్థన మందిరాల వద్ద శాంతి భద్రతల పరిరక్షణ చేయాలని, ట్రాఫిక్ నియంత్రించి, కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపాలిటీలలో సైతం అవసరమైన ఏర్పాట్ల కోసం అధికారులకు సూచనలు జారీ చేశామని అన్నారు.

రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ఎక్కడైనా డ్రైయినేజి, అప్రోచ్ రోడ్డు గుంతల మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని అన్నారు.




మసీదుల వద్ద హైమాస్ లైట్, వీధిదీపాల పని తీరు పర్యవేక్షించాలని, మసీదుల వద్ద పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.

ప్రతి మసీదు వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

నిరంతరాయ విద్యు త్ సరఫరా ఉండాలని, మసీదులకు అవసరమైన మేర త్రాగునీటి సరఫరాను అందిస్తామని అన్నారు. ప్రతి మసీదు దగ్గర పారిశుధ్య నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఏదైనా మస్జిద్ దగ్గర త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా సంబంధించి ఏదైనా పనులు ఉంటే వెంటనే తెలియజేయాలని ముఖ్యంగా ఈద్గాలు, కబ్రస్తాన్ లలో పిచ్చి మొక్కలు తొలగించాలని పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచాలని కలెక్టర్ తెలిపారు.

గ్రామ పంచాయతీలలో ఉన్న మస్జిద్ జాబితా తయారు చేసి రెగ్యులర్ గా అక్కడ పారిశుధ్య పనులు జరిగేలా పంచాయతీ. అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు.

ప్రతి మస్జిద్ పరిసరాలలో సిసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం ప్రతి మసీదు వద్ద చేయా ల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ కేబినెట్ భేటీ

### పలు కీలక అంశాలపై సీఎం చర్చ



**అమరావతి, జనవరి 28 :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం ఏపీ సచివాలయంలో కేబినెట్ భేటీ కానుంది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులు, అధికారులతో చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై దిశానిర్దేశం చేయనున్నారు. వెలగపూడిలోని సచివాలయానికి 10:15లకు సీఎం రానున్నారు. ఉదయం 10:30లకు కేబినెట్ భేటీలో పాల్గొననున్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల తేదీల ఖరారు, కొత్త పెట్టుబడులు, భూ కేటాయింపులపై సీఎం చర్చించనున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అభివృద్ధి దిశగా అడుగులు వేస్తూ పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. సుమారు 35 అంశాలతో కూడిన ఈ అజెండాలో సంక్షేమం, మౌలిక సదుపాయాలు, యువతకు ప్రోత్సాహం వంటి అంశాలకు పెద్దపీట వేయనున్నారు.కేబినెట్ భేటీలో చర్చకు వచ్చే కీలక అంశాలు:ఈరోజు జరిగే మంత్రివర్గ సమావేశంలో ప్రధానంగా ఈ క్రింది అంశాలపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.బడ్జెట్ సమావేశాలు: త్వరలో జరగనున్న ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్?ను కేబినెట్ ఖరారు చేసే అవకాశం ఉంది.భూ కేటాయింపులు: రాష్ట్రంలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి వివిధ సంస్థలకు భూములు కేటాయించే ప్రతిపాదనలకు మంత్రిమండలి ఆమోదం తెలపనుంది.దావోస్ పర్యటన: తన దావోస్ పర్యటనలో ముఖ్యమంత్రి, పారిశ్రామికవేత్తల మధ్య కుదిరిన ఒప్పందాలపై చర్చకు అవకాశాలు ఉన్నాయి. ఏపీ పెట్టుబడుల అమలుపై మంత్రివర్గంతో సీఎం చర్చించే ఛాన్స్ ఉంది.

## తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో స్పీడు పెంచిన జనసేన

**- కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు**

**హైదరాబాద్ :**తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నగారా మోగింది. ఈ మేరకు షెడ్యూల్ ప్రకటించిన రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ). బుధవారం నుంచే (జనవరి 28) నుంచి నామినేషన్లు స్వీకరిస్తోంది. దీంతో అన్ని పార్టీల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. ఈ క్రమంలో జనసేన పార్టీ కూడా రంగంలోకి దిగింది. ఈ మేరకు మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరే షన్లకు కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసింది. ఇందులో జిల్లా, నియోజకవర్గాల స్థాయి నేతల ను సభ్యులుగా చేర్చింది.జనసేన మున్సిపల్ ఎన్నికల కో–ఆర్డినేషన్ కమిటీ జిల్లాల వారీగా కమిటీ సభ్యుల పేర్లు..

రంగారెడ్డి – శంకర్ గౌడ్
కరీంనగర్ – సాగర్ ఆర్కే నాయుడు
మెదక్ – రాధారాం రాజలింగం
మహబూబ్‌నగర్ – ముమ్మారెడ్డి ప్రేమకుమార్
వరంగల్ – మడి రెడ్డి దామోదర్ రెడ్డి
నల్గొండ – మేకల సతీష్ రెడ్డి
ఖమ్మం – మిరియాల రామకృష్ణ
నిజామాబాద్ – మాచ సుధాకర్
ఆదిలాబాద్ – మంథని సంపత్ కుమార్

నియోజకవర్గాల వారీగా కమిటీ సభ్యుల పేర్లు..

డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు – దాసరి రవిష్‌పినపాక, యెల్లందు, భద్రాచలం – వేముల కార్తిక్




జనసేన తొలి నామినేషన్.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో పెద్దపల్లిలో జనసేన పార్టీ తొలి నామినేషన్ వేసింది. పెద్దపల్లి 9వ వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న జనసేన పార్టీ అభ్యర్థి సుమ – యాదవ్ రాజు నామినేషన్ దాఖలు చేశారు. కాగా, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో జనసేన జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకుడు, నటుడు సాగర్ ఆర్కే నాయుడు ఇటీవల ధీమా వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటామని చెప్పారు. అంతేకాకుండా పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి సముచిత గుర్తింపు ఉంటుందని వెల్లడించారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్.తెలంగాణలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేశారు. జనవరి 28 నుంచి జనవరి 30 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. జనవరి 31న నామినేషన్ల పరిశీలన, ఫిబ్రవరి 3న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు.

## అప్పుల సంఖ్య పెంచి కాంగ్రెస్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు

**హైదరాబాద్ :** ప్రజల గురించి పట్టించుకునే తీరిక, ఉద్దేశ్యం కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని.. అందుకే ఇచ్చిన అన్నీ హామీలను తుంగలో తొక్కిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న కాంగ్రెస్ కు ప్రజలు బుద్ధి చెప్పి మున్సిపల్ ఏన్నికల్లో ప్రజకు బీఆర్?ఎస్ వెంట నిలబడతారని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలని పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్?లో మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ తన అనుచరులతో కలిసి బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరగా,



పార్టీ కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డిపై విరుచుకుపడ్డారు. రెండు సంవత్సరాల్లో అన్ని రంగాల్లో విఫలం అయిన కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడి అద్భుతమైన విజయం సాధించాలన్నారు. ఈ ఎన్నికల్లో అందరు కలిసి సమిష్టిగా ఎన్నికల్లో పోరాడాలని కేటీఆర్ కోరారు. కేవలం మున్సిపల్ ఎన్నికలు మాత్రమే కాకుండా రానున్న ప్రతి ఎన్నికల్లోనూ గులాబీ జెండాకు, కారు గుర్తుకు మద్దతు ఇచ్చి కేసీఆర్‌ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కాంగ్రెస్, 12 ఏండ్లుగా దేశంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎలాంటి అభివృద్ధి చేయకుండా టైంపాస్ చేస్తున్నాయని, అందుకే తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఏర్పడిందని కేటీఆర్ అన్నారు. తెలివిలేని వ్యక్తి రాష్ట్రాన్ని పాలిస్తున్నారని, రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని. అందుకే గత ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు చేస్తూ పరిపాలనను వదిలిపెట్టారు. అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి వాటి అమలును పూర్తిగా విస్మరించారని, ప్రశ్నిస్తే బెదిరింపులు, కేసులు, అబద్ధాలకు దిగుతున్నారని కేటీఆర్ ఆరోపించారు.

## తెలంగాణలో ఓటర్ లిస్ట్ సవరణ

**- హైదారాబాద్‌లో భారీగా ఓటర్ల తొలగింపు**

**హైదారాబాద్:**భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ చేపట్టిన విషయం తెలిసిందే. మొదటి దశలో భాగంగా బిహార్‌లో.. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ముందు ఓటర్ల జాబితా సవరణ చేపట్టింది. ఆ తర్వాత రెండో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ఎస్ఐఆర్ జరిగి ంది. ఇప్పటికే ఆయా రాష్ట్రాలు, కేంద్ర పాలిత పాంత్రాల్లో ఓటర్ల జాబితా డ్రాఫ్ట్ విడుదల చేసింది ఎన్నికల సంఘ ం. దాని ప్రకారం ఒక్కో రాష్ట్రంలో భారీగా ఓటర్లను తొలగించింది. అత్యధికంగా ఉత్తర్‌ప్రదేశ్‌లో 2.89 కోట్ల ఓటం ను తొలగించింది. తర్వాతి దశలో తెలంగాణలోనూ ఎస్ఐఆర్ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా భారీ సంఖ్యలో ఓటర్లను తొలగిస్తారనే ప్రచారం జరుగుతో ంది.హైదరాబాద్‌లో భారీగా తగ్గనున్న ఓటర్లుతెలంగాణలో, ముఖ్యంగా హైదరాబాద్‌లో.. ఎస్ఐఆర్ తర్వాత ఓటర్ల సంఖ్య భారీగా తగ్గే అవకాశాలు ఉన్నట్లు పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇటీవల జరిగిన 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో మొత్తంగా 6.5 కోట్ల ఓట్లను తొలగించారని ఉదహరిస్తున్నారు. తెలంగాణలో కూడా ఇలాగే జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. కాగా, ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వారిని.. "గైర్హాజరు, వేరే చోటుకు మారినవారు లేదా మరణించిన/ నకిలీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెడ్/డుప్లికేట్–" అనే కేటగిరీల్లోకి విభజిస్తున్నారు. "ఆబ్సెంట్" అంటే ఆచూకీ లభించని వారు. "షిఫ్టెడ్" అంటే మరొక ప్రదేశానికి వలస వెళ్లినవారు. "డెడ్/డుప్లికేట్" అంటే చనిపోయినప్పటికీ ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్లు, ఒకటి కంటే ఎక్కువసార్లు జాబితాలో కనిపించే పేర్లు.కాగా, గత మూడు సార్వత్రిక ఎన్నికల్లో హైదరాబాద్‌లో పోలింగ్ శాతం చాలా తక్కువగా నమోదు అయింది. . ఆబ్సెంట్, షిఫ్టెట్, డెడ్ లేదా డుప్లికేట్ ఓటర్లు కూడా ఉండే అకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు. గత 14 ఏళ్లలో నగరం నుంచి చాలా మంది వేరే చోట్లకు వలస వెళ్లే అవకాశం ఉంది. లేదా విదేశాల్లో సెటిల్ అయ్యే ఛాన్స్ కూడా ఉంది. ఎస్ఐఆర్?లో వీరందరి ఓట్లు తొలగిస్తే.. మొత్తం ఓటర్లు భారీగా తగ్గిపోనున్నారని విశ్లేషకులు అంటున్నారు. కాగా, ఎస్ఐఆర్ ప్రక్రియపై ఎన్డీఏ పాలిత రాష్ట్రాలు అభ్యంతరం తెలపనప్పటికీ.. ప్రతిపక్ష రాష్ట్రాలైన పశ్చిమ బెంగాల్, కర్ణాటక, వంటి రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి.

## చేగుంట మండలం పాలం పల్లి గ్రామంలో సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మి స్వామి అధ్యక్షత గ్రామసభ.



**చేగుంట జనవరి 28 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం పొలంపల్లి గ్రామంలోప్రజల ఆలోచన మేరకు గ్రామ అభివృద్ధి కోసం పలు తీర్మానాలు మొదటిగా రెడ్డిపల్లి వడ్డరి కాలనీ నుండి పొలంపల్లి పెద్ద చెరువు కట్ట వరకు బీటీ రోడ్డు నిర్మాణాల కోసం , మరియు గ్రామ అభివృద్ధి కోసం పలు గ్రామ సమస్యలపై తీర్మానం చేయడం జరిగింది. గ్రామ సెక్రెటరీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలతో నుండి వచ్చిన సమస్యలను గ్రామసభ తీర్మానం చేయడం జరిగింది ఉప సర్పంచ్ సత్య గౌడ్, వార్డు సభ్యులు చింతకాయల ప్రవీణ్, మైలారం రాజు, గరిగే మంజుల, కొండికలమ్మ, యాట మౌనిక, శేఖర్ గౌడ్, గ్రామ ప్రజలు, మండల ఉన్నత అధికారులు వ్యవసాయ అధికారి మాధవి, మిషన్ భగీరథ ఏ ఈ,మహిళ సంఘాల సిసి శంకర్, జిపిఓ నరేందర్ రెడ్డి, ఫారెస్ట్ సైకాదర్ రవికుమార్, ఏఎన్ఎం కర్ణం నాగమణి, అంగన్వాడి టీచర్ మమత, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, సిహెచ్ఎం పక్షవాతం వికలాంగుల జిల్లా ఉన్నతాధికారి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తప్పులు లేకుండా నామినేషన్ పత్రాలు నింపాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**



**మెదక్ జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** తప్పులు లేకుండా నామినేషన్ పత్రాలు నింపాలనీ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. మెదక్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ పత్రాలలో తప్పులు లేకుండా నింపేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మైనంపల్లి హనుమంతరావు దుబ్బాక ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు





**చేగుంట జనవరి 28 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం నుండి మైనంపల్లి హనుమంతరావు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు చేగుంట మండలం సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు స్రవంతి సతీష్ వడియారం సర్పంచ్ సాయికుమార్ గౌడ్ చేగుంట ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేగుంట మండలంలో నుండి అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి వారు మాట్లాడుతూ మా కాంగ్రెస్ పార్టీ వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న నేపథ్యంలో మా అభివృద్ధిని చూసి మిగతా పార్టీ వాళ్ళందరూ చేరుతున్నారు కాంగ్రెస్ అంటేనే అభివృద్ధి అంటే కాంగ్రెస్. అని అన్నారు

# రసాయన శాస్త్రంలో ఎస్.డి.భవానీకి పీహెచ్.డీ.



**పటాన్ చెరు జనవరి: 28(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్.డి.భవానీ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'గాడోలియనం-డోప్ చేయబడిన నికెల్ ఫెర్రైట్ నానోపార్టికల్స్ యొక్క లక్షణాలపై భస్మీకరణ ఉష్ణోగ్రత, కూర్పు యొక్క ప్రభావం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.పూర్ణచంద్రరావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ భవానీ అధ్యయనం, సోల్-జెల్ ఆటో-దహన పద్ధతిని ఉపయోగించి జీడీ-డోప్డ్ నికెల్ ఫెర్రైట్ నానోపార్టికల్స్ యొక్క సంశ్లేషణ, లక్షణాలను అన్వేషించినట్టు తెలియజేశారు. వాటి నిర్మాణ, క్రియాత్మక లక్షణాలపై కాల్సినేషన్ ఉష్ణోగ్రత ప్రభావాన్ని పరిశీలించామన్నారు. ఈ పరిశోధన ఫలితాలు అధిక-ఫ్రీక్వెన్సీ ఎలక్ట్రానిక్స్, మాగ్నెటిక్ పరికరాలు, ఈఎంఐ షీల్డింగ్, మైక్రోవేవ్ టెక్నాలజీలలో అనువర్తనాల కోసం ఈ నానోమెటీరియల్ల సామర్థ్యాన్ని హైలైట్ చేస్తాయని తెలిపారు.డాక్టర్ భవానీ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం

**- భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం**
**రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**







**పటాన్ చెరు జనవరి: 28(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం కర్ధనూర్ గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల కాంప్లెక్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ ఈ స్టాంప్స్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ. ప్రజలకు సౌకర్యవంతంగా, అత్యాధునిక సదుపాయాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడతగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోపల ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఇంటిగ్రేటెడ్ కార్యాలయములో 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించామని తెలిపారు . అందులో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కర్దనూర్?లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 20వేల ఎస్ఎఫ్టీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై భారం పడకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రాజ్ పుష్ప ఇన్?ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్?ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అధునాతన హంగులతో భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. అలాగే కనీసం ఐదేళ్ల పాటు ఆయా భవనాల నిర్వహణ బాధ్యత కూడా నిర్మాణ సంస్థలదే ఉండేలా నిబంధనలు పొందుపరిచామని మంత్రి స్పష్టం చేశారు. ఈ సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోకొత్తగా పెళ్లి రిజిస్ట్రేషన్?కు వచ్చే జంటలకు ,చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు, దివ్యాంగులకు వయోవృద్ధులకు,పేద ప్రజలకుఅవసరమైన అన్ని అధునాతన హంగులతో ఫైవ్ స్టార్ వసతులతో, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సామాన్య ప్రజలకు అందుబాటులో తేనున్నామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తి హంగులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాజ్ పుష్ప సంస్థ తమ స్వస్థలమైన కరీంనగర్ జిల్లాలో కూడా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించేందుకు ముందుకు రావడాన్ని అభినందించారు. రాజ్ పుష్పతో పాటు అపర్ణ వంటి ఇతర సంస్థలు కూడా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, భూమికి భూధార్ మ్యాప్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిగినా ఒకే ప్లాట్?ఫారంలో భూమి వివరాలు, సరిహద్దులు, నిషేధిత సర్వే నెంబర్ల వివరాలు లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు.కొత్త యాప్ ద్వారా డబుల్, ట్రిపుల్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లను జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. భూధార్ కార్డు పూర్తయ్యాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో భూములు సర్వే చేపడుతున్నామని అందుకు 5500 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేలు నిర్వహించేందుకు ఆధునిక పరికరాలు కొనుగోలు చేశామని చెప్పారు. భూ సమస్యలు తగ్గితే జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి మరింతగా వస్తాయని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రానికి పటాన్?చెరు పారిశ్రామిక హబ్?గా మారిందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు దావోస్ పర్యటనలో 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకురావాలంటే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలకు అనేక భూ సమస్యలు వచ్చాయని, దాని కారణంగా ప్రజలు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు ఈ స్టాంప్స్ శాఖ కమిషనర్ రాజీవగాంధీ హనుమంతు మాట్లాడుతూ... రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ.14,500 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని, ఓఆర్ఆర్ పరిధిలోని మరియు వెలుపల ఉన్న కార్యాలయాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి సమీకృత భవనాలు నిర్మించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. పటాన్?చెరు పరిధిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరుతో పాటు సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్లు, స్టాంపు కొనుగోలు తదితర సేవల కోసం అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఒకే భవనంలో అన్ని సేవలు అందించే విధంగా ఈ సమీకృత కార్యాలయాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు , ఆర్డీఓ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి , రాజ పుష్ప ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి ,రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్








**మెదక్ జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గురువారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో మీడియా సెంటర్ ను అదనపు ఎస్పీ మహేందర్, అదనపు కలెక్టర్ నగేష్ లతో కలసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ..ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు లో భాగంగా మీడియా సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపల్ ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా సెంటర్ ద్వారా నిఘా పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఆర్ ఓ బాబు రావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న క్షతగాత్రులను స్వయంగా అంబులెన్సులో ఎక్కించిన అదనపు ఎస్పీ మహేందం







**రామాయంపేట మండలం జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
అక్కన్నపేట గ్రామ శివారులోని అక్కన్నపేట ఫారెస్ట్ పార్క్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామం నుంచి పాతూర్ సంతకు వెళ్తున్న ఆటో అదుపు తప్పి ట్రాక్టర్?ను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఢీకొన్న తీవ్రతకు వాహనం పూర్తిగా ధ్వంసమై, ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. అదే వాహనంలో ఉన్న మరికొందరు తీవ్రంగా గాయపడగా, ప్రమాదంతో రహదారిపై ట్రాఫిక్ పూర్తిగా నిలిచిపోయింది.ఇదే సమయంలో రామాయంపేట వైపు వెళ్తున్న మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ ప్రమాదాన్ని గమనించి వెంటనే ప్రమాద స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రులను సహాయపడేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో, ఆయన తన గన్?మన్ ప్రశాంత్, డ్రైవర్ గోవర్ధన్, మరియు కాట్రాయల్ సర్పంచ్, సహాయంతో గాయపడిన వారిని స్వయంగా అంబులెన్సులో ఎక్కించి ఆసుపత్రికి తరలించారు. అనంతరం అక్కడే ఉండి ట్రాఫిక్ నియంత్రణ చేపట్టి వాహనాల రాకపోకలను సజావుగా నిర్వహించారు.అదనపు ఎస్పీ మహేందర్ చూపిన మానవత్వం, సేవాభావం అక్కడున్న ప్రజలను ఆకట్టుకుంది. విధి నిర్వహణకే పరిమితం కాకుండా, ఆపద సమయంలో ప్రజలకు అండగా నిలవడం పోలీస్ శాఖ సేవాతత్వానికి నిదర్శనంగా నిలిచింది

# పకడ్బందీగా మున్సిపల్ నామినేషన్ల ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులకు సూచించారు

**నర్సాపూర్ మున్సిపాలిటీ జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
బుధవారం నర్సాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను ఆర్డిఓ, తాహాసిల్దార్ ,మున్సిపల్ కమిషనర్ తో కలిసి పరిశీలించారు.నామినేషన్ పత్రాలను, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఎన్నికల సంఘం నియమాలను అనుసరించి కొనసాగాలన్నారు.నామినేషన్ పత్రాలలో తప్పులు నింపకుండా చూడాలన్నారు. నామినేషన్ పత్రాలతో పాటు జతచేసే జిరాక్సను సరిచూసి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, తాహాసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్, తదితరులు ఉన్నారు.




# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును పరిశీలించిన జిల్లా అదనపు ఎస్పీ మహేందర్




**మెదక్ జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన సందర్భంగా మెదక్ మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తును జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.నామినేషన్ కేంద్రాల పరిసరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు ప్రాపోజర్లు మాత్రమే అనుమతించబడతారని తెలిపారు. అభ్యర్థులు మరియు వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని సూచించారు.ట్రాఫిక్?కు అంతరాయం కలగకుండా వాహనాలను దూరంగా పార్క్ చేయాలని, గుంపులుగా రావడం, నినాదాలు చేయడం, ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. సీసీటీవీ కెమెరాల పర్యవేక్షణ, మెటల్ డిటెక్టర్లు, బారికేడ్లు, ట్రాఫిక్ నియంత్రణ వంటి భద్రతా చర్యలను సమర్థవంతంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.జిల్లాలో శాంతియుత, స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు పోలీస్ శాఖ పూర్తిగా కట్టుబడి ఉందని ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ వెంట మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మెదక్ టౌన్ ఇన్స్పెక్టర్ మహేష్, ఎస్ఐలు లింగం, విఠల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమీన్పూర్‌లో మిన్నంటిన జాతర సంబరాలు: తుమ్మల పాండురంగారెడ్డి నివాసం నుండి బోనమెత్తిన జోగిని శ్యామల

**- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**అమీన్పూర్, జనవరి 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పరిధిలోని అమీన్పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని సమ్మక్క-సారక్క జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మాజీ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వేడుకలలో భాగంగా, ఆయన నివాసం నుండి ప్రముఖ జోగిని శ్యామల అమ్మవారికి బోనం సమర్పించారు.ఈ ఆధ్యాత్మిక వేడుకకు పటాన్?చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వారి సతీమణి గూడెం యాదమ్మ తో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. తుమ్మల పాండురంగారెడ్డి నివాసం వద్ద ఎమ్మెల్యే దంపతులకు ఘనస్వాగతం లభించింది. అనంతరం వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, జోగిని శ్యామల బోనం ఊరేగింపును ప్రారంభించారు. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.అమీన్పూర్‌లో మేడారం సందడి :జోగిని శ్యామల గారు బోనం ఎత్తుకుని శివసత్తుల పూనకాలతో వెళ్తుంటే అమీన్పూర్ ప్రాంతమంతా భక్తి నినాదాలతో మారుమోగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "గత 15 ఏళ్లుగా పాండురంగారెడ్డి మేడారం జాతరను ఇక్కడే తలపించేలా అద్భుతంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో పాండురంగారెడ్డి రాజకీయంగా మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలి, ఇంకా అభివృద్ధి చెందాలి" అని దీవించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానంద్,అమీన్పూర్ మాజీ కౌన్సిలర్లు, పటాన్?చెరు నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. పాండురంగారెడ్డి నివాసం నుండి ప్రారంభమైన ఈ శోభాయాత్ర జాతర ప్రాంగణం వరకు అత్యంత కోలాహలంగా సాగింది.

# మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామాయంపేట్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పరిశీలించారు.

**రామాయంపేట మున్సిపాలిటీ జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**నామినేషన్ ప్ర క్రియ ప్రశాంతంగా, సక్రమంగా జరిగేలా తీసుకోవాల్సిన భద్రతా ఏర్పాట్లపై సిబ్బందికి సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు, సీసీ కెమెరాల పనితీరు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను ఆయన స్వయంగా పరిశీలించారు.అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే సమయంలో ఎన్నికల నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, అనుచరులు అధిక సంఖ్యలో రావద్దని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు రామాయంపేట్ ప్రాంతంలో నిరంతర భద్రతా పర్యవేక్షణ కొనసాగుతుందని అదనపు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, పోలీస్ సిబ్బంది నామినేషన్ ప్రక్రియను




సజావుగా నిర్వహించేందుకు సమన్వయంతో పనిచేయాలని



ఆదేశించారు. ప్రజలు కూడా ఎన్నికల నిర్వహణలో సహకరించాలని కోరారు.

# మెదక్ పట్టణంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ కీలక ప్రకటన

**- రాబోయే మున్సిపల్ టిఆర్పి పార్టీ మెదక్ మున్సిపాలిటీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుంది**




**మెదక్ జనవరి 28 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** జిల్లా మండల నాయకత్వంతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించారు మున్సిపల్ పాలన వైఫల్యాలపై గట్టిగా ప్రశ్నించిన పార్టీ నేతలు ప్రజా సమస్యలే అజెండాగా ఎన్నికల్లో బలంగా పోటీ చేస్తాం టీఆర్?ఏ పార్టీరాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ మెదక్ పట్టణంలో నిర్వహించింది. జిల్లా, మండల నాయకత్వంతో కలిసి పార్టీ వ్యూహాలు ప్రకటిస్తూ ప్రజల సమస్యలపై పోరాటానికి సిద్ధమని నేతలు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బసవపురం నగేష్ జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు

# జిన్నారంలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ: కాంగ్రెస్ పార్టీలో చేరిన రాళ్ళకత్వ తండా యువ నాయకులు




**జిన్నారం జనవరి 28:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని రాళ్ళకత్వ తండాకు చెందిన పలువురు యువ నాయకులు ఆ పార్టీని వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.రాళ్ళకత్వ తండాకు చెందిన యువ నాయకులు ప్రవీణ్, గోపి, జనక్, లక్ష్మణ్, కుమార్, సుమన్, చిన్న మరియు శివలు బీఆర్ఎస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. అనంతరం పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ని కలిసి పార్టీలో చేరారు. వారికి కాట శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై యువత పెద్ద ఎత్తున పార్టీలోకి వస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో యువత భాగస్వామ్యం కీలకమని, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ సముచిత గౌరవం ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన యువ నాయకులు మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తున్న కాట శ్రీనివాస్ గౌడ్ గారి నాయకత్వంపై నమ్మకంతోనే తాము కాంగ్రెస్ పార్టీలో చేరామని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ప్రకటించారు.

# హైదరాబాద్ వింగ్స్ ఇండియా 2026 - ఆకర్షణీయంగా ప్రత్యేక డ్రోన్ షో




**హైదరాబాద్** : బేగంపేట విమానాశ్రయంలో వింగ్స్ ఇండియా 2026 ప్రదర్శనను పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ప్రారంభించారు. పౌరవిమానయాన శాఖ, ఫిక్కీ ఆధ్వర్యంలో దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 31 వరకు ఈ ప్రదర్శన కొనసాగనుంది. ఎయిర్? ఇండియా, హాల్, ఇండిగో సహా విమానయాన సంస్థలకు చెందిన అధునాతన విమానాలు, హెలికాప్టర్లను ప్రదర్శనలో ఉంచారు. ఈ సందర్భంగా తొలి రోజు ఎయిర్? షోతో పాటు రాత్రివేళ డ్రోన్లతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. డ్రోన్ షో చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. హైదరాబాద్?లో జరుగుతున్న వింగ్స్ ఇండియా 2026 ప్రదర్శనను ఉద్దేశించి మోదీ ప్రత్యేక వీడియో సందేశం ఇచ్చారు.నేడు భారత్ ప్రపంచంలో విమానయాన రంగంలో 3వ అతిపెద్ద దేశమని ప్రయాణీకుల సంఖ్య కూడా గణనీయంగా పెరుగుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రభుత్వ దూరదృష్టి వల్ల గతేడాది వందలాది కొత్త విమానాలకు సంస్థలు ఆర్డర్ చేశాయని రాబోయే రోజుల్లో మరిన్ని చిన్న పట్టణాల్లో కూడా విమానాశ్రయాలు నిర్మిస్తామని చెప్పారు.హైదరాబాద్‌లో వింగ్స్? ఇండియా 2026 – ఆకర్షణీయంగా ప్రత్యేక డ్రోన్ షో (జుుఎ)సులువుగా చేరుకునేలా విమానయాన రంగం : గత పదేళ్లలో ఎయిర్ పోర్టుల సంఖ్య 160కి పెరిగిందని ఉడాన్ స్కీం వల్ల ఎంతో మంది ఫ్లైట్?లలో ప్రయాణించారని మోదీ అన్నారు. 400 కంటే ఎక్కువ ఎయిర్ పోర్టులు వస్తాయని చెప్పారు. నేడు కేంద్ర ప్రభుత్వం పర్యాటక ప్రాంతాలను సులువుగా చేరుకునేలా ప్రముఖ ప్రదేశాలకు విమాన సౌకర్యం కల్పిస్తోందని ఇందుకు ఈ రంగంలో అధిక పెట్టుబడులు అవసరమని ఆయన అన్నారు. విమానయాన రంగం అభివృద్ధికి విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా విమానాలను తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఇప్పటికే అత్యధిక సంఖ్యలో విమాన విడి భాగాల ఉత్పత్తి కేంద్రంగా మన దేశం నిలిచిందన్నారు.రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు : ఈ సందర్భంగా 2028 కల్లా పౌరవిమానయాన రంగంలో రూ. 15 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎయిర్? అథారిటీ ఆఫ్? ఇండియా సంస్థ ప్రకటించింది. వచ్చే మూడు రోజుల్లో సంస్థల మధ్య చాలా ఒప్పందాలు జరిగే అవకాశం ఉందని పౌరవిమానయాన శాఖ కార్యదర్శి వెల్లడించారు. వింగ్స్? ఇండియా ప్రదర్శనలో వివిధ దేశాలు, సంస్థలకు చెందిన విభిన్న రకాల విమానాలు, హెలికాప్టర్లు, పోర్టబుల్? ఫ్లయిట్లు, వాణిజ్య విమానాల విన్యాసాలు ఆకట్టుకుంటున్నాయి.

